తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం 08 మే 2026
పేజీలు : 8

## ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

○కామారెడ్డి మున్సిపల్ కో-ఆప్షన్ స్థానాల్లో కాంగ్రెస్ హవా

○మూడు స్థానాలు కాంగ్రెస్ ఖాతాలోకి ఎన్నికైన సభ్యులకు ఘన సన్మానం

**కామారెడ్డి ప్రతినిధి, మే 07 (జనంసాక్షి)**
కామారెడ్డి మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని మరోసారి చాటుకుంది. మొత్తం నాలుగు కో-ఆప్షన్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో పొత్తులో భాగంగా ఒక స్థానాన్ని బీఆర్ఎస్‌కు కేటాయించగా, మిగిలిన మూడు స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ విజయంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది.ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులను కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు గోనే సునీత శ్రీనివాస్, ఆస్మా ముబషిర్, అలీ బిన్ అబ్దుల్లా,పొత్తులో భాగంగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన కుంభాల రవి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



గారు హాజరై నూతనంగా ఎన్నికైన సభ్యులను అభినందించారు. పూలమాలలు, శాలువాలతో వారిని సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన కో-ఆప్షన్ సభ్యులు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మిగతా 3లో



## విపత్తుల సన్నద్ధతపై మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

వార్తా లోపలి పేజీలో

# రైతులకు ఎన్పీడీసీఎల్ పెద్దపీట

○ పలు కార్యక్రమాలతో రైతులకు మరింత చేరువ

○ రైతు వారోత్సవాలలో ఎన్పీడీసీఎల్ చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన

○ ఎస్ఈ గంగాధర్

**సుల్తానాబాద్,మే 07(జనంసాక్షి) :**
రైతులకు ఎన్పీడీసీఎల్ పెద్దపీట వేస్తోంది అనీ, పలు కార్యక్రమాలతో రైతులకు మరింత చేరువ అవుతుందని, "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ రైతు వారోత్సవాలలో భాగంగా ఎన్పీడీసీఎల్ చేపడుతున్న కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తున్నామని ఎస్ఈ గంగాధర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో, "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ, రైతు వారోత్సవాలలో భాగంగా గురువారం వ్యవసాయ క్షేత్రాలు -- సౌర విద్యుత్ కేంద్రాలు (పీఎం -కుసుమ్)" అనే అంశంపై రైతులకు.సర్కిల్ పరిధి,అన్ని మండలాలలోగల రైతువేదికలలో అవగాహన కల్పించామని సూపరింటెండింగ్ ఇంజనీర్ గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు(ఎఫ్ పీ ఓ ఎస్), సహకార సంఘాలు, ప్రజా ప్రతినిధులు వివిధ గ్రామాల నుండి విచ్చేసి పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ఎన్పీడీసీఎల్ లో రైతుల శ్రేయస్సు కొరకు అందిస్తున్న గృహ జ్యోతి, పొలం బాట/ ప్రజా బాట, విద్యుత్ భద్రతల గురించి దృశ్య రూపకంగా రూపొందించిన వీడియో విజువల్ ద్వారా ప్రదర్శన చేశామని చెప్పారు. ఇందులో ఎన్పీడీసీఎల్ లో రైతుల గురించి చేపడుతున్న కార్యక్రమాలను సవివరంగా వివరించారు. రాష్ట్రంలోని వ్యవసాయనికి ఉచిత విద్యుత్ సరఫరా అందిస్తున్నామని, రైతులకు ఆర్థిక భారం తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తున్నామని చెప్పారు. గతంలో రైతులు చెల్లించే రూ.20,000 నుండి రూ.60,000 వరకు ఉన్న ఓఆర్సీ చార్జీలను రద్దు చేశామని, రైతులు చెల్లించాల్సిన రుసుము వ్యవసాయ కనెక్షన్ కేవలం కిలోవాట్ కు రూ.1000 మాత్రమే అన్నారు. ఈ కొత్త విధానం ద్వారా వినియోగదారులు, రైతులు విద్యుత్ కనెక్షన్లు వేగంగా పొందగలరని ఎంత చార్జీలు చెల్లించాలో ముందుగానే స్పష్టత ఉంటుందని, అనవసర ఆలస్యం పూర్తిగా తగ్గుతుందని వివరించారు. 2030 నాటికి 20,000 మెగావాట్ల పునరుత్పాదక శక్తి జోడించాలని తెలంగాణ రాష్ట్రం లక్ష్యంగా పెట్టుకున్నామని, సౌర, పవన, జల, భూఉష్ణ, బయోమాస్, గ్రీన్ హైడ్రోజన్ ప్రగతిలో తెలంగాణ సత్తా చాటడమే లక్ష్యం అన్నారు. పీఎం సూర్యఘర్ పథకం క్రింద సోలార్ రూఫ్ టాప్ ను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. పీఎం - కుసుమ్-ఏ పథకం క్రింద రైతులు తమ వ్యవసాయ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం ద్వారా మిగిలిన విద్యుత్ ను డిస్కం కు విక్రయించడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని చెప్పారు. పీఎం కుసుమ్-సి పథకం కింద 7.5 కిలో వాట్ల సోలార్ ద్వారా నడిచే పంపు సెట్ ను లైవ్ డెమో ద్వారా రైతులకు వివరించారు. ఈ పంపు సెట్ వలన వాడనప్పుడు అదనపు ఆదాయం సమకూరుతుందని వివరించారు. రైతులకు రాయితీలతో కూడిన సోలార్ పథకాలను సద్వినియోగపరుచుకోవాలని చెప్పారు. మోడల్ సోలార్ విలేజ్ లో సోలార్ స్వయం సమృద్ధి లక్ష్యంతో రాష్ట్రంలోని 81 గ్రామాలు పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎంపిక చేయడం జరిగిందని, ఈ పథకం క్రింద 38,216 గృహ వినియోగదారులు, 16,078 వ్యవసాయ వినియోగదారులు నమోదు చేసుకున్నారని చెప్పారు.



వినియోగదారులకు, రైతులకు విద్యుత్ వినియోగంలో భద్రతపై అవగాహన పెంపొందించేందుకు మే 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు వారం రోజుల పాటు సర్కిల్ పరిధిలో విద్యుత్ భద్రత వారోత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని చెప్పారు. విద్యుత్ ప్రమాదాలను జీరో స్థాయికి తీసుకురావడమే ఈ కార్యక్రమాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యుత్ వినియోగంలో నిర్లక్ష్యం, అజాగ్రత్త, ఆలసత్వం కారణంగా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని, స్వీయ నియంత్రణ ముఖ్యమని అన్నారు. నిర్లక్ష్యంగా విద్యుత్ పరికరాల వినియోగం, పాడైన నాసిరకం, అతుకుల వైర్ల వినియోగం, ఎర్తింగ్ లేకపోవడం, తడిసిన చేతులతో విద్యుత్ పరికరాలను ముట్టుకోవడం వలన ప్రమాదాలు జరుగుతాయని చెప్పారు.

**- రైతులకు కీలక సూచనలు :**
తెగి పడిన విద్యుత్ తీగలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకరాదు,వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలి. తడి చేతులతో స్విచ్‌లు, పరికరాలు ఆపరేట్ చేయరాదు. గృహాల్లో, వ్యవసాయ క్షేత్రాల్లో సరైన ఎర్తింగ్ వ్యవస్థ ఉండాలి.మీటర్లు, సర్వీస్ వైర్లు, స్విచ్‌బోర్డులు సకాలంలో తనిఖీ చేయించుకోవాలి.రైతులు మోటార్లు, పంప్‌సెట్లు వాడేటప్పుడు భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని,మోటార్ స్టార్టర్ల వద్ద ఇన్సులేషన్ సరిగా ఉండాలి.తడి నేలపై నిలబడి స్విచ్ ఆన్ చేయరాదు. విద్యుత్ లైన్లకు సమీపంలో నీటి పైపులు,లోహ పరికరాలు ఉపయోగించేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యుత్ శాఖ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రమాదకర లైన్లు, వంగిన విద్యుత్ స్తంభాలు, పాత వైర్లను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపడుతున్నారన్నారు. వినియోగదారులకు నిరంతరాయంగా, సురక్షితంగా విద్యుత్ సరఫరా చేయడం కోసం చర్యలు తీసుకుంటున్నామని ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ గంగాధర్, డీఈ రాజా బ్రహ్మ చారి, ఏడిఈ కుమారస్వామి, ఏఈ సైఫోద్దీన్, లైన్ ఇన్స్పెక్టర్ కాట మల్లేశం, విద్యుత్ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు

# కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించిన బీజేపీ



గోదావరిఖని, జనంసాక్షి :భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం గురువారం ముట్టడించారు. పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి జక్కుల నరహరి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసిపేట శివాజీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసిపేట శివాజీ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో ఒక్క రూపాయికే దహన సంస్కారాలు నిర్వహించే “ఆఖరి దఫా” పథకాన్ని నిలిపివేయడం వల్ల ప్రస్తుతం రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే ఆ పథకాన్ని పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ పథకంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న సుమారు 120 కుటుంబాలు ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఈ పథకం కింద పనిచేసిన వారికి చెల్లించాల్సిన సుమారు రూ. 26 లక్షల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. వారం రోజుల్లో బిల్లులు చెల్లించకపోతే పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని హెచ్చరించారు. అలాగే బీజేపీ జిల్లా కార్యదర్శి సోమారపు లావణ్య మాట్లాడుతూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలను సంబంధిత అధికారులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు రామగుండం మున్సిపల్ కౌన్సిల్ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ ముదిరాజ్తో పాటు కొండపర్తి సంజీవ్, కొమ్మ శ్రీనివాస్, ఐత పవన్, సిరిసేటి మల్లేష్, అందే రాజ్‌కుమార్, బుంగ మహేష్, బూడిద రమేష్, పంగ రవి, కన్నూరి భాస్కర్, సప్ప నాగరాజు, నరేష్ గౌడ్, వేరుకొండ ప్రవీణ్ గౌడ్, మెరుగు శ్రీనివాస్, భాష బోయిన వాసు, ఆకాష్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు. అలాగే గత రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు చల్లా శోభారాణి, కాంపెల్లి రఘు, చుక్కల రాములు, వెలుతురు సరిత రాజయ్య, అరిగేల శ్రావణ్, సిలివేరి అంజి, ఇరుగురాల శివ, పాశం రాజు, ఆడెపు కార్తీక్, చుక్క సాయి ప్రదీప్, లింగాల శంకర్, నాగ సుజశ్రీ శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

# కరీంనగర్ బంద్‌కు బీఆర్ఎస్ పిలుపు

## గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు



**కరీంనగర్ టౌన్, మే 7 ( జనం సాక్షి)** మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధికారిక క్యాంపు కార్యాలయంపై బీజేపీ గూండాలు దాడి చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తీవ్రంగా ఖండించింది. ఈ ఘటన ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడిగా భావిస్తున్నామని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు పేర్కొన్నారు. రాజకీయ ప్రత్యర్థులపై ఇలాంటి దాడులు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనతో కరీంనగర్ పట్టణంలో శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా దిగజారిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, కరీంనగర్‌లో శాంతిభద్రతలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ దాడికి నిరసనగా భారత రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన కరీంనగర్ పట్టణ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపారు. ఈ బంద్‌కు పట్టణ ప్రజలు, వ్యాపార వర్గాలు, యువత, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

# మైదంబండ గ్రామంలో రైతు వార కార్యక్రమం



**ముత్తారం ,మే 07(జనంసాక్షి) :** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో రైతు వారముకార్యక్రమంలో భాగంగా గురువారం పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం మైదంబండ రైతు వేదిక కార్యాలయం మండల వ్యవసాయ శాఖఅధికారి అనూష ఆధ్వర్యంలో రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏడిఏ అంజలి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని చేసుకోవాలని ముఖ్యంగా సద్వినియోగం సూచించారు. సేంద్రీయ వ్యవసాయం,సిఫారసు చేసిన మేరకు ఎరువుల యాజమాన్యం,పంట మార్పిడి, సాగునీటి ఆదా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులను కోరారు.. రైతులు పంట మార్పిడి పాటించాలని వరి పంట యొక్క విస్తీర్ణాన్ని తగ్గించాలని ఆయిల్ పామ్ పంట సాగును పెంచాల్సిన అవసరం చాలా ఉందని సందర్భంగా తెలిపారు. అదేవిధంగా వాలా కాలంలో వేయాల్సిన సన్న రకాల సాగును పంట రకాల గురించి రైతులకు వివరించారు. ఉద్యాన శాఖ శాఖ ఆధ్వర్యంలో అధికారులు కూరగాయలు, పండ్ల తోటలతో పాటు ఆయిల్ ఫామ్ పంట సాగు ను దాని యొక్క లాభాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బియ్యాని శివకుమార్,ధర్యాపూర్ సర్పంచ్ రాపెల్లి రాజయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి హారిక, హార్టికల్చర్ విస్తరణ అధికారి రాజశేఖర్, ఆయిల్ ఫామ్ ఎక్స్టెషన్ అధికారి అజయ్,తోపాటు వివిధ శాఖల అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ శాఖ ,విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో

# సౌర విద్యుత్‌పై అవగాహన సదస్సు



**కరీంనగర్ టౌన్, మే 07( జనం సాక్షి )** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక రైతు వారములో భాగంగా విద్యుత్ శాఖ , వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్వంలో దుర్శేడ్ రైతు వేదికలో రైతులకు వ్యవసాయ క్షేత్రాలలో సౌర విద్యుతు కేంద్రాల ఏర్పాటు గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . దీనికి ముఖ్య అతిథిగాఎన్పీడీసీఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ కరీంనగర్ రవీందర్ హాజరై మాట్లాడుతూ సౌర విద్యుతు కేంద్రాల ఏర్పాటులో అనుసరించాల్సిన నియమాలు, విద్యుత్ ప్రమాదాల నివారణకు పాటించాల్సిన భద్రత నియమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ మండల గ్రామాల కు సంభందించిన పజా ప్రతినిధులు , రైతులు హాజరై గ్రామాల్లోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. స్పందించిన అధికారులు సమస్యలను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఈ ఆపరేషన్స్ కరీంనగర్ రాజం, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సత్యం , ఏ ఏ ఈ ఎన్పీడీసీఎల్ బొమ్మకల్ ప్రదీప్ రెడ్డి , సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# రైతులు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలి

**భిక్కనూరు మే 07 (జనం సాక్షి)**మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో రైతు వేదికలో గురువారం రైతు వారోత్సవాలు వ్యవసాయ క్షేత్రాల అభివృద్ధి పీ.ఎం,కుసుం పథకం కింద సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు అంశాలపై”99”డేస్ యాక్షన్ ప్లాన్”లో భాగంగా ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక సమావేశంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు, భిక్కనూర్ మండల విద్యుత్ శాఖ నార్త్ ఏఈ.బాలాజీ మాట్లాడుతూ వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, సౌర విద్యుత్ వినియోగం ద్వారా సాగు ఖర్చుల తగ్గింపు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు, ప్రత్యేకంగా పీఎం కుసుం( ౄవీ– ఖఖూఖవీ) పథకం ద్వారా రైతులు సౌర విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఆదా చేసుకోవడంతో పాటు అదన పాదాయం పొందే అవకాశాలపై వివరించారు. పథకం ముఖ్య అంశాలులిసామర్థ్యం: 7.5ఖఔ సోలార్ పవర్ ప్లాంట్ సాంకేతికత:లిఅత్యుత్తమ నాణ్యత కలిగిన సోలార్ ప్యానల్స్ మౌంటింగ్ స్ట్రక్చర్స్ ఎర్తింగ్ మరియు ఇతర అవసరమైన పరికరాలుసమకూర్చబడతాయి, హై రైజ్ స్ట్రక్చర్;లి సోలార్ ప్యానల్స్ 10 అడుగులెత్తున నిర్మాణంపై అమర్చబడతాయి అందువల్ల ప్యానెల్స్ కింద ఉన్న స్థలాన్ని రైతులు తమ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవచ్చు. 5 సంవత్సరాల వరకు ఉచిత సేవలులి సోలార్ సిస్టం ఏర్పాటు చేసిన తర్వాత ఐదు సంవత్సరాల పాటు ఏవైనా మరమ్మతులు లేదా నిర్వహణ అవసరమైతే సంబంధిత కంపెనీ ఉచితంగా నిర్వహిస్తుంది. డిస్కం నుండి విద్యుత్ వినియోగం లేదు;లి పంపుసెట్లు పూర్తిగా సౌర విద్యుత్ పై మాత్రమే చేస్తుంది, అందువల్ల డిస్కొంట్ నుండి విద్యుత్తు వినియోగం అవసరం ఉండదు. పర్యావరణ పరిరక్షణ;లి కాలుష్య రహిత సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది. ఈ పథకంలో” మోడల్ సోలార్ విలేజ్”కార్యక్రమం కింద ఎంపికైన గ్రామాలలో ఉన్న ప్రస్తుత గ్రిడ్ కు అనుసందనమైన వ్యవసాయ పంపుసెట్లు సౌరీకరణకు ఎం.ఎన్.ఆర్.ఇ ద్వారా 30% శాతం కేంద్రం ఆర్థిక సహాయం సి.ఎఫ్.ఏ అందించబడుతుంది, మిగిలిన నిధులు రైతుపై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమకూర్చబడతాయి అని తెలియజేశారు,ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ కుంట లింగారెడ్డి,వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గాయపడిన బీఆర్ఎస్ కార్యకర్తకు నేతల పరామర్శ



**కరీంనగర్ టౌన్, మే 7 ( జనం సాక్షి )** కరీంనగర్‌లో చోటుచేసుకున్న రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో బీజేపీ కార్యకర్తల దాడిలో గాయపడిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త సంపత్‌ను ఆ పార్టీ రాష్ట్ర నాయకులు గురువారం ఆసుపత్రిలో పరామర్శించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంపత్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న నాయకులు, ఆయనకు అవసరమైన మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయ విభేదాలు హింసాత్మక ఘటనలకు దారితీయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. అభిప్రాయ భేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని, దాడులు చేయడం వంటి చర్యలు సమాజానికి తప్పు సందేశం ఇస్తాయని పేర్కొన్నారు. గాయపడిన కార్యకర్తకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పరామర్శ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మణ్‌రావు, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ప్రజల విశ్వాసానికి నిదర్శనంగా అభివర్ణించారు. కామారెడ్డి మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే కైవసం చేసుకుందని, ఇప్పుడు కో–ఆప్షన్ స్థానాల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతుగా తీర్పు ఇచ్చారని అన్నారు. పొత్తు ధర్మాన్ని గౌరవిస్తూ ఒక కో–ఆప్షన్ స్థానాన్ని బీఆర్ఎస్‌కు కేటాయించామని పేర్కొన్నారు. “కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధికి మారు పేరు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం మా ప్రభుత్వ లక్ష్యం. కామారెడ్డిని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపడతాం అని తెలిపారు. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించిన ఆయన, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి గల్లీ, ప్రతి వార్డు అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మీరు ప్రజల ఆశయాలను నెరవేర్చే ప్రజాప్రతినిధులుగా పనిచేయాలి. మీ మీ గల్లీల్లో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా ముందుకు సాగాలి. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కోవాలి. మీ పనితీరుతో కాంగ్రెస్ పార్టీకి, నాకు మంచి పేరు తీసుకురావాలి అని సూచించారు. రాష్ట్రంలోనే కామారెడ్డి మున్సిపాలిటీని రోల్ మోడల్‌గా నిలబెట్టే బాధ్యత అందరిదని పేర్కొన్న షబ్బీర్ అలీ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా పనిచేయాలని కోరారు.

ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేణి సందీప్ , గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ ఉమా శ్రీనివాస్ ,జిల్లా ఉపాధ్యక్షులు పండ్ల రాజు , రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇలియాస్, గంప ప్రసాద్, పాత దివ్య ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తక్కల్లపల్లిలో బడిబాట కార్యక్రమం



**కథలాపూర్, మే 7(జనంసాక్షి)**

కథలాపూర్ మండల పరిధిలోని సిరికొండ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల తక్కల్లపల్లి లో బడిబాట నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జక్కుల లక్ష్మి నరసయ్య గ్రామ సర్పంచ్ భూపల్లి రాజ గంగారాం ఇతర ప్రజాప్రతినిధులు అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేష్ , జయలక్ష్మి బొమ్మెన, సిరికొండ, తక్కలపల్లి ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాలల సౌకర్యాలు కల్పిస్తున్నటువంటి వివిధ సదుపాయాలు విద్య గురించి మరియు ఈ సంవత్సరం పదవ తరగతిలో మండల స్థాయిలో మన గ్రామ పాఠశాల ప్రథమ స్థానం పొందినదని తెలియజేస్తూ మన ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చాలని పేర్కొనడం జరిగింది.



## పాక్స్ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన లోక బాపు రెడ్డి

**కథలాపూర్, మే 6(జనంసాక్షి)**

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం లోని పాక్స్ చైర్మన్ పదవి పైన ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిన పిఏసిఎస్ చైర్మన్ ల పదవీ కాలాన్ని కొనసాగించాలని కోర్టు ద్వారా తీర్పు వెలువడిన అనంతరం బుధవారం రోజు కథలాపూర్ మండల భూషన్ రావు పెట్ లోని పాక్స్ సొసైటీ చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్, భూషన్ రావు పెట్ పిఏసిఎస్ చైర్మన్ లోక బాపు రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట ప్యాక్స్ వైస్ చైర్మన్ మిట్టపల్లి లక్ష్మి గంగారెడ్డి,గుండారపు గంగాధర్, ఆకుల నర్సయ్య, క్యాతం అనంత రెడ్డి, తిపిరెడ్డి శ్రీకాంత్, లోక రాజ రెడ్డి,మరియు గడ్డం దులూర్ రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, పురుకుటపు గంగారెడ్డి,సూరనేని వినోద్ రావు, పాక్స్ సీఈఓ సంజీవ్,రాగుట్ల విజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా సుందరకాండ ప్రవచన జ్ఞాన యజ్ఞం ప్రారంభం

**కరీంనగర్ బ్యూరో, మే 07 (జనంసాక్షి) :**

భక్తితో సమాజంలో మెదలాలని తద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి వారి పరివారంతో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో వారి సారథ్యంలో బ్రహ్మశ్రీ డా.గర్రెపల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు నిర్వహింప బడేటువంటి సుందరకాండ ప్రవచన జ్ఞాన యజ్ఞాన్ని వేడుకగా సాంప్రదాయబద్ధంగా శ్రీరాముడికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రామాయణంలోని సుందరకాండ కు ప్రత్యేకత ఉన్నదని, రామాయణం, విశిష్టతను తెలియపరచినటువంటి సుందరకాండని ప్రతి ఒక్కరూ పట్టించాలని, తెలుసుకోవాలని వారు చెప్పారు. వాల్మీకి మహర్షి రచించినటువంటి సుందరకాండ ద్వారా రామాయణం మొత్తం తెలుసుకోగలుగుతామని, సీతను కనుగొనేందుకు హనుమంతుడు చేసినటువంటి ప్రయత్నాలను చాలా చక్కగా తెలుసుకోవచ్చని వారు చెప్పారు. సుమారు 2000 శ్లోకాలు కలిగినటువంటి సుందరకాండలో అత్యద్భుతంగా విషయాలు తెలపడం జరిగిందని వారు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగా విచ్చేసినటువంటి నగరపాలక సంస్థ



మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... హనుమాన్ జయంతి సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సుందరకాండ ప్రవచన కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషదాయకమని, ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని భక్తి భావంతో మెదడాలని తోటి వారికి సహాయపడాలని సూచించారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రేమ, ఆప్యాయతను, ఓపికను పెంపొందించుకొని అభివృద్ధి వైపు పయనించాలని వారు చెప్పారు. మరో ఆత్మీయ అతిథి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... హనుమంతుడు సకల బలశాలని రాముని కొలిచినటువంటి తీరు నేటికీ ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని వారు చెప్పారు. సుందరకాండలోని విషయాల ద్వారా రామాయణం ప్రాముఖ్యతను మనం తెలుసుకోగలుగుతామని వారు చెప్పారు. హనుమంతుడు అంకితభావానికి నిర్వచనమని భక్తి భావానికి స్ఫూర్తిదాయకమని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో 24వ డివిజన్ కార్పొరేటర్ వొంటల సత్యనారాయణ రెడ్డి, పలువురు ఆలయాల కమిటీల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నగర ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం




- ○24 గంటల పాటు అందుబాటులో ఉంటూ.. అన్నదాత అభ్యున్నతికి కృషి చేస్తాం..
- ○పాలకవర్గం నియామకానికి సహకరించిన సీఎం, పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు, రాజ్యసభ సభ్యులు, విప్ లు, ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు.
- ○కరీంనగర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఆకుల నరసయ్య..

**కరీంనగర్ బ్యూరో, మే 07 (జనంసాక్షి) :**

రైతులకు సేవ చేసే గొప్ప అవకాశం రావడం అదృష్టమని నిరంతరం అన్నదాతకు అండగా నిలిచి అభివృద్ధికి తోడ్పడుతామని కరీంనగర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ఆకుల నరసయ్య తెలిపారు. కరీంనగర్ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రభుత్వం నియమించిన నేపథ్యంలో గురువారం రోజు కరీంనగర్ డిసిసి కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య పాలకవర్గ సభ్యులతో, విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కరీంనగర్ మార్కెట్ కమిటీని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. పాలకవర్గం నియమకంతో పాటు తనకు చైర్మన్ గా అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాజ్యసభ సభ్యుడు వేము నరేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ లుఆది శ్రీనివాసు, చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ తో పాటు సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ కార్పోరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ తో పాటు మాజీ ఎమ్మెల్యేలు ఆరేపల్లి మోహన్, కోడూరు సత్యనారాయణ గౌడ్, ముఖ్య నేతలు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం పెద్ద బాధ్యత అప్పగించిందని రైతులకు సేవ చేయడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. 24 గంటల పాటు అందుబాటులో ఉండి అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు.

తాను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చానని రైతుల కష్టాలు తెలుసని వారికి అండగా ఉంటామని తెలిపారు. పంట ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించే విషయంలో ధాన్యం కొనుగోలు విషయంలో అండగా ఉంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు సూచనలు సలహాల మేరకు మార్కెట్ కమిటీని అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే మార్కెట్ కమిటీ ని ఆదర్శంగా తయారు చేసి, అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని వారి అడుగుజాడల్లో తమ పాలకవర్గం నడుస్తుందని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పంజాల శ్రీనివాస్ గౌడ్, బోనాల శ్రీనివాస్, మిసాల శంకర్, రావణ వేణి సంపత్, మాలోతు మాలతి, శివనాథుని వెంకటేశ్వర్లు, పల్లా శివకుమార్, కార్పొరేటర్లు భాస్కర్ నాయక్, కల్లేపల్లి శారద, బాలరాజు, ఆకుల నందిని ఉదయ్, గంట శ్రీనివాస్, కాంతాల జగన్ రెడ్డి, ఇక్రమ్ సికిందర్, కాంగ్రెస్ నాయకులు ఎన్నం రజిత రెడ్డి, అర్ష మల్లేశం, పెద్దపల్లి రవీందర్, గడ్డం విలాస్ రెడ్డి, వేల్పుల వెంకటేష్, సరిల్ల రతన్ రాజు, గండి రాజేశ్వర్, గండి శ్యామ్, కాసారపు కిరణ్ కుమార్, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంగుల క్యాంప్ కార్యాలయంపై దాడి సీపీఐ ఖండన

### విమర్శలకు సమాధానం చెప్పలేక దాడులకు పాల్పడటం సిగ్గుచేటు

### పంజాల శ్రీనివాస్



**కరీంనగర్ టౌన్ , మే 7 ( జనం సాక్షి )** కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంపు కార్యాలయంపై బీజేపీ నాయకులు కర్రలతో దాడి చేయడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు ఎంపీ బండి సంజయ్‌పై చేసిన విమర్శలకు రాజకీయంగా సమాధానం చెప్పకుండా, సహనం కోల్పోయి దాడులకు పాల్పడటం హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వాహనంపై, అలాగే గంగుల కమలాకర్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంపై బీజేపీ నాయకులు దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. బాధ్యత గల ఎంపీ, కేంద్రమంత్రి అయిన బండి సంజయ్‌పై విమర్శలు వస్తే దాడులు చేయాలని కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నారా అన్న అనుమానం కలుగుతోందని అన్నారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్‌లో అల్లర్లు సృష్టించి శాంతియుత వాతావరణాన్ని దెబ్బతీయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. దాడి జరిగినది బీఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అయినప్పటికీ, అది ప్రభుత్వ కార్యాలయం అన్న విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోకుండా దాడి చేయడం దారుణమన్నారు.దాడికి పాల్పడిన వారిని పోలీసులు వెంటనే గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినంగా వ్యవహరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## క్రీడా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని రాణించాలి

### డిప్యూటీ డైరెక్టర్ అశోక్ కుమార్



**కరీంనగర్ టౌన్ మే 7 ( జనం సాక్షి )** కరీంనగర్‌లోని క్రీడా మౌలిక సదుపాయాలను యువ క్రీడాకారులు సద్వినియోగం చేసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డిప్యూటీ డైరెక్టర్ గుగులోతు అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం కరీంనగర్ డాక్టర్ అంబేద్కర్ స్టేడియాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ, కరీంనగర్‌లో ఉన్న క్రీడా సదుపాయాలు తెలంగాణకే ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. క్రీడాకారులు క్రమశిక్షణతో శిక్షణ పొందుతూ అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు అశోక్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు నాగిరెడ్డి సిద్ధారెడ్డి, కోశాధికారి పి. స్వరూప చారి, కోచ్‌లు వావిలాల కిష్టయ్య, పవన్ కుమార్, శ్రీకాంత్, మల్లేశ్వరి, ఏ. సంపత్ కుమార్, సాయి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## సిరికొండలో విద్యుత్ అధికారుల అవగాహన సదస్సు



**సిరికొండ, మే 7 (జనం సాక్షి):** సిరికొండ రైతు వేదికలో ట్రాన్స్‌కో విద్యుత్ అధికారులు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 7.5 కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ విద్యుత్ వ్యవస్థలు, పీ ఎం కుసుము పథకం, అన్నదాత–విద్యుత్ ప్రైవేట్ పథకాలపై ఏఈ శ్రీనివాస్ రైతులకు వివరించారు. వ్యవసాయ రంగంలో విద్యుత్ వినియోగాన్ని తగ్గిస్తూ, సౌరశక్తి వినియోగాన్ని పెంచేందుకు ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మోడల్ సోలార్ విలేజ్ కార్యక్రమం ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. సోలార్ విద్యుత్ వినియోగంతో విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు.

## ఇంటర్ బోర్డు విలీనంపై ప్రభుత్వం పునరాలోచించాలి

### ఎకనామిక్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల తిరుమల్



**మంథని, (జనంసాక్షి ) :** తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డును విద్యాశాఖలో విలీనం చేసే అంశంపై ప్రభుత్వం ఒక్కసారి పునరాలోచన చేయాలని తెలంగాణ ఎకనామిక్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల తిరుమల్ ఒక ప్రకటనలో కోరారు. ప్రత్యేకంగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ బోర్డును విలీనం చేయడం వల్ల విద్యార్థులపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ప్రత్యేక బోర్డు ఉండటం వల్లనే జాతీయ స్థాయి పరీక్షల్లో తెలుగు విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఈ మార్పుల వల్ల అటు విద్యార్థులు, ఇటు ఇంటర్ వ్యవస్థ లో పని చేస్తున్న అధ్యాపకులు, ప్రిన్సిపాల్లు, సిబ్బంది ఇబ్బందులకు గురవుతారన్నారు.ఇంటర్మీడియట్ అడ్మిషన్ల ప్రక్రియకు షెడ్యూల్ ప్రకటించిన బోర్డు వెంటనే దానిని రద్దు చేయడం తగదన్నారు. పాఠశాలల్లో కళాశాలలను విలీనం చేయడం వల్ల అనేక రకాల సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని విలీనం పై మరోసారి మేధావులతో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

## లారీల కొరతను నివారించేందుకు చర్యలు చేపట్టిన ఎస్సై ఏఎంసీ చైర్మన్



**రుద్రంగి మే 7 (జనం సాక్షి)** రుద్రంగి మండల కేంద్రంలో కొనుగోలు చేసిన వడ్లను త్వరితగతిన రైస్ మిల్లులకు పంపే ఏర్పాట్లలో భాగంగా గురువారం స్థానిక ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి, ఎస్సై మోతిరామ్ ల ఆధ్వర్యంలో లారీలను సేకరించే పనిలో పడ్డారు. ఈ సందర్భంగా వారు రుద్రంగి మండల కేంద్రంలో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేందుకు లారీలు కొరత ఉండడంతో బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు మిల్లర్లు మరియు లారీల కాంట్రాక్టు దారు కలిసి యుద్ధ ప్రాతిపాదికన కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని మార్కెట్ యార్డుల నుండి తరలించే పనిలో ఉన్నారు. అందులో భాగంగానే తమ వంతుగా రుద్రంగి మండల కేంద్రంలో ఖాళీగా ఉన్న, అటువైపుగా ఖాళీగా వస్తున్న లారీలను గుర్తించి వాటి ద్వారా కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, గడ్డం స్వామి, దువ్వాక గంగాధర్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అల్లూరి పోరాటస్ఫూర్తితో మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధం కండి



**సిరికొండ, మే 7 (జనం సాక్షి):** సిరికొండ మండలంలోని గడ్కోల్ గ్రామంలో అల్లూరి సీతారామరాజు 102వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నాయకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు చేసిన త్యాగాలు, పోరాటస్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ పాలకులకు ఎదురొడ్డి పోరాడిన అల్లూరి సాహసం చిరస్మరణీయమని అన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజల హక్కులు, రైతుల సమస్యలు, నిరుద్యోగం వంటి అంశాలపై యువత ముందుకు వచ్చి పోరాడాల్సిన అవసరం ఉందని సూచించారు. అల్లూరి చూపిన మార్గంలో నడుస్తూ సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల త్యాగాలను కూడా స్మరించుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ యువకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు సన్మానం



**సిరికొండ, మే 7 (జనం సాక్షి):** సిరికొండ మండలంలోని పెద్దవాల్గొట్ గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్ ఆధ్వర్యంలో పదవ తరగతిలో 500 మార్కులకు పైన వచ్చిన విద్యార్థిని,విద్యార్థులు పిట్ల శ్రీవర్షిణి,వినయ్ కుమార్ చారి, జి. సుదీప్తిలకు శాలువాలతో సన్మానం చేసి, మేమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ తలకట్టు రాములు, జేపీ కార్యదర్శి వార్డు సభ్యులు గోపి, టీ నవీన్, జి పుష్ప, వీడీసీ చైర్మన్ టీ సాగర్ రెడ్డి, పురం రుక్మ , శ్రీకాంత్ గౌడ్, కారోబార్ చింటు, మమత, సౌజన్య, గంగారం సింగ్, రవి, రాజేష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు.

## ఆంజనేయస్వామి దేవస్థానానికి ఐఎస్వో ధ్రువీకరణ



**మల్యాల మే 7 (జనం సాక్షి)** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానానికి ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ ధ్రువీకరణ పత్రాలను (ఐఎస్వో) ప్రతినిధులు రామలక్ష్మి మరియు సత్యసాయి చేతుల మీదుగా ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ అంజనారెడ్డి స్వీకరించారు.ఆలయ పరిపాలన,భక్తులకు అందిస్తున్న సేవలు,పరిశుభ్రత,భద్రతా ప్రమాణాలు, నిర్వహణ వ్యవస్థలను పరిశీలించిన అనంతరం మంజూరు చేసింది.ఆలయ అభివృద్ధి,భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనలో భాగంగా చేపట్టిన చర్యలకు గుర్తింపుగా ఈ ధ్రువీకరణ లభించడం విశేషమని ఈవో అంజనారెడ్డి తెలిపారు.

## ఆదివారహస్వామిని దర్శించుకున్న మంత్రి అడ్లూరిసతీమణి



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని నియోజక వర్గం పరిధిలోని కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు శ్రీ ఆదివారహ స్వామిని గురువారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి, వారి కుమారుడు తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు రామానుజ చార్యులు, దేవస్థాన డైరెక్టర్ తీగల రాజయ్య లు వారినిశాలువాతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు.

# కరీంనగర్‌లో ఉద్రిక్తత.. గంగుల క్యాంప్ ఆఫీస్ వద్ద బీజేపీ-బీఆర్ఎస్ ఘర్షణ

**కరీంనగర్ టౌన్ మే 7 (జనంసాక్షి)**
కరీంనగర్‌లో రాజకీయ ఉద్రిక్తతలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ శ్రేణులు భారీ ఆందోళన చేపట్టాయి. పెద్ద ఎత్తున చేరుకున్న కార్యకర్తలు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అధికారిక క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు.

ఈ సమయంలో క్యాంప్ ఆఫీస్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించేందుకు వచ్చిన పాడి కౌశిక్ రెడ్డి కారుపై బీజేపీ కార్యకర్తలు రాళ్లతో దాడి చేశారు. ఈ ఘటనలో కారు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అలాగే క్యాంప్ కార్యాలయంలోని ఫర్నిచర్‌ను కూడా ధ్వంసం చేసినట్లు సమాచారం.బండి సంజయ్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బీజేపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగంలోకి దిగి కార్యకర్తలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆందోళనకారులు అదుపు తప్పడంతో పోలీసులు లాఠీచార్జ్ చేసి వారిని చెదరగొట్టారు. ఈ తోపులాటలో పలువురు కార్యకర్తలకు స్వల్ప గాయాలు అయినట్లు తెలుస్తోంది.ప్రస్తుతం గంగుల కమలాకర్ క్యాంప్ ఆఫీస్ వద్ద భారీగా పోలీసు బలగాలు మోహరించగా, కరీంనగర్ పట్టణంలో అదనపు నిఘా ఏర్పాటు చేశారు. బీజేపీ-బీఆర్ఎస్ శ్రేణుల మధ్య నెలకొన్న ఉద్రిక్తతతో జిల్లాలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.





# సానిటేషన్ డ్రైవ్ను నిరంతరం కొనసాగిస్తాం..

## నగరపాలక సంస్థ మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని, జనంసాక్షి:**
రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఖాళీ ప్లాట్ల యజమానులు తమ స్థలాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. గురువారం 34వ డివిజన్‌లోని కృష్ణా నగర్ ప్రాంతాన్ని స్థానిక కార్పొరేటర్ స్వప్న ప్రియ భరత్ గౌడ్ తో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు, తుప్పలు, పొదలు పెరిగి పందులకు ఆవాసాలుగా మారడంతో అపరిశుభ్రత పెరుగుతోందన్నారు. స్థానికుల ఫిర్యాదుల మేరకు చేపట్టిన ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లో కొన్ని స్థలాలను మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేసి, రోడ్లపైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించారని తెలిపారు.డివిజన్‌లోని ప్రధాన నాలాపై ఆక్రమణలు ఉండటంతో వర్షాకాలంలో నీటి ప్రవాహం ఆగిపోతూ ఇళ్లలోకి వరద నీరు చేరుతోందన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో యంత్రాలతో పాటు 20 మంది పారిశుద్ధ్య కార్మికులతో కాలువల్లో పూడిక తొలగింపు చేపట్టామని, ఆక్రమణలను కూడా తొలగించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సూచనల మేరకు ప్రతి డివిజన్‌లో సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించేలా సానిటేషన్ డ్రైవ్‌ను నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తున్నామని మేయర్ తెలిపారు. ప్రజలు కూడా రోడ్లపై, కాలువల్లో చెత్త వేయకుండా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ డీఈఈ షాభాజ్, టీపీఎస్ నవీన్, వార్డు అధికారి బీచుపల్లి తిరుపతి, శానిటరీ జవాన్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సన్మానం

**చొప్పదండి ,మే 6 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇటీవల విడుదల చేసినా 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాదించిన పద్మశాలి కులము కి చెందిన విద్యార్థులను చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని భక్త మార్కండేయ దేవాలయం లో నిర్వహించిన కార్యక్రమంలో పదో తరగతి ఫలితాలను తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సన్మానించి భవిష్యత్తు లోలక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చేసుకుని లక్ష్య సాధన దిశగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చొప్పదండి పట్టణ పద్మశాలి కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పచ్చునూరి తిరుపతి, యువజన సంఘం అధ్యక్షుడు అనుమల్ల సత్యం మరియు పట్టణ సంఘం, ప్రధాన కార్యదర్శ వల్లాల జగన్, యువజన



సంఘం ప్రధాన కార్యదర్శి గుండేటి వెంకటరమణ, సబ్ కమిటి చైర్మన్ ఎన్నం మునిందర్, దండే రాజయ్య,జాయింట్ సెక్రటరీ దూస రాము, ఉపాధ్యక్షులు దూస శంకర్,బొద్దుల వెంకటేశం, అనుమల్ల రమేష్, అనుమల్ల లక్ష్మిరాజం,జక్కని మల్లేశం, వల్లాల మహేష్ యువజన సంఘం ఉపాధ్యక్షులు కళ్యాణడపు శ్రీనివాస్, కస్తూరి వెంకటసాయి యువజన సంఘం ముఖ్య సలహాదారుడు మంచికట్ల మల్లేశం, మరియు కుల బాంధవులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గంగుల కార్యాలయంపై దాడి సిగ్గుచేటు

## సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి మండిపాటు



కరీంనగర్ టౌన్ **జనంసాక్షి:**
కరీంనగర్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రభుత్వ క్యాంపు కార్యాలయంపై బీజేపీ నాయకులు చేసిన దాడిని సీపీఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ ప్రత్యర్థుల కార్యాలయాలపై భౌతిక దాడులు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆయన పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉన్న నాయకులు సంయమనం పాటించాలని, పరుష పదజాలానికి దూరంగా ఉండాలని సూచించారు. రాజకీయ విమర్శలకు ప్రతివిమర్శలు సహజమే కానీ, దాడులకు దిగడం సిగ్గుచేటు చర్య అని విమర్శించారు. సమాజానికి మార్గనిర్దేశం చేయాల్సిన రాజకీయ నాయకులు, కార్యకర్తలు వీధి రౌడీల మాదిరిగా ప్రవర్తించడం తగదన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన రాజకీయ పార్టీలే దాడుల వరకు వెళ్లడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల మధ్య సిద్ధాంత విభేదాలు సహజమని, కానీ రాజకీయ కక్షసాధింపుల కోసం భౌతిక దాడులకు దిగడం సమాజానికి మంచిది కాదన్నారు. కరీంనగర్‌లో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని గుర్తు చేశారు. దాడిలో పాల్గొన్న గుండాలను గుర్తించి, దాడికి ప్రేరేపించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు.

### మన్యం వీరుడు అల్లూరి స్ఫూర్తితో

### అభివృద్ధి పేరిట విధ్వంసాన్ని వ్యతిరేకిద్దాం



**నిజామాబాద్ అర్బన్ మే 07 జనంసాక్షి:**
కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి పేరిట అడవులను బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్తూ విధ్వంసాన్ని సృష్టిస్తుందని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ×నగర అధ్యక్ష కార్యదర్శులు దేవరాజు మల్లికార్జున్, మాశల్కర్ శివకుమార్× అన్నారు.సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో ఈరోజు నిజామాబాద్ నగరంలోని కోటగల్లీలో అల్లూరి వర్ధంతి సందర్భంగా అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలను అడవుల నుంచి వెళ్లగొట్టి అదాని అంబానీ కంపెనీలకు మైనింగ్ చేసుకోవడానికి, అక్రమంగా ఖనిజాన్ని దోచుకోవడానికి ఒప్పందాలు చేసుకొని పర్యావరణ విధ్వాంసానికి పాల్పడుతుందని విమర్శించారు. అడవి పై ఆధారపడిన ప్రజల జీవనోపాదికి దెబ్బ కొట్టి జీవించే హక్కును హరించి వేస్తుందని చెప్పారు. ఆదివాసీలను బూటకపు ఎన్కౌంటర్లలో చంపివేసి భయభ్రాంతులకు గురి చేస్తుందని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని, దోపిడిని వ్యతిరేకించిన అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో అడవిని దోచుకోవడాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఆదివాసీల జీవించే హక్కు కోసం ఐక్య ఉద్యమాలు నిర్మించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర నాయకులు జి రమేష్, ఎల్లప్ప భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రమేష్, శంకర్ దాసు తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో పోలీసుల అవగాహన కార్యక్రమం

**బాన్సువాడ మే 7 (జనంసాక్షి)**
బాన్స్వాడ నియోజకవర్గంలో నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ ఆవరణలో గురువారం 07-05-2026 తేదీన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం వేసవి కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాదక ద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత వంటి అంశాలపై జరిగింది. కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారి ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు, నసురుల్లాబాద్ ఉప పోలీస్ అధికారి రాఘవేంద్ర సూచనలతో పోలీస్ కళాబృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేస్తూ 1930 సహాయ సంఖ్యకు ఫోన్ చేయాలని, ఎవరికీ ఓటీపీ వివరాలు చెప్పవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 100 కు కాల్ చేయాలని తెలియజేశారు. వేసవి కాలంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.పోలీస్ కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్లు రామంచ తిరుపతి, శేషరావు, కానిస్టేబుల్లు ప్రభాకర్, సాయిలు పాటలు, మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సహాయ ఉప పోలీస్ అధికారి గంగారాం, కానిస్టేబుల్ సాయికుమార్, బాన్సువాడ షీ టీం సభ్యులు అనిల్, పార్వతి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# రైతులు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవాలి

**భిక్కనూరు మే 07 (జనంసాక్షి)**
మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో రైతు వేదికలో గురువారం రైతు వారోత్సవాలు వ్యవసాయ క్షేత్రాల అభివృద్ధి పీ.ఎం,కుసుం పథకం కింద సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు అంశాలపై"99"డేస్ యాక్షన్ ప్లాన్"లో భాగంగా ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక సమావేశంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు, భిక్కనూర్ మండల విద్యుత్ శాఖ నార్త్ ఏఈ.బాలాజీ మాట్లాడుతూ వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, సౌర విద్యుత్ వినియోగం ద్వారా సాగు ఖర్చుల తగ్గింపు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు, ప్రత్యేకంగా పీఎం కుసుం పథకం ద్వారా రైతులు సౌర విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఆదా చేసుకోవడంతో పాటు అదన పాదాయం పొందే అవకాశాలపై వివరించారు.

### పథకం ముఖ్య అంశాలు

సామర్థ్యం: 7.5KW సోలార్ పవర్ ప్లాంట్ సాంకేతికత:అత్యుత్తమ నాణ్యత కలిగిన సోలార్ ప్యానల్స్ మౌంటింగ్ స్ట్రక్చర్స్ ఎర్తింగ్ మరియు ఇతర అవసరమైన పరికరాలు సమకూర్చబడతాయి, హై రైజ్ స్ట్రక్చర్; సోలార్ ప్యానల్స్ 10 అడుగులెత్తున నిర్మాణంపై అమర్చబడతాయి అందువల్ల ప్యానెల్స్ కింద ఉన్న స్థలాన్ని రైతులు తమ అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవచ్చు. 5 సంవత్సరాల వరకు ఉచిత సేవలు సోలార్ సిస్టం ఏర్పాటు చేసిన తర్వాత ఐదు సంవత్సరాల పాటు ఏవైనా మరమ్మతులు లేదా నిర్వహణ అవసరమైతే సంబంధిత కంపెనీ ఉచితంగా నిర్వహిస్తుంది. డిస్కం నుండి విద్యుత్ వినియోగం లేదు; పంపసెట్లు పూర్తిగా సౌర విద్యుత్ పై మాత్రమే చేస్తుంది, అందువల్ల డిస్కౌంట్ నుండి విద్యుత్తు వినియోగం అవసరం ఉండదు. పర్యావరణ పరిరక్షణ; కాలుష్య రహిత సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుంది. ఈ పథకంలో" మోడల్ సోలార్ విలేజ్"కార్యక్రమం కింద ఎంపికైన గ్రామాలలో ఉన్న ప్రస్తుత గ్రిడ్ కు అనుసంధనమైన వ్యవసాయ పంపుసెట్లు సౌరీకరణకు ఎం.ఎన్.ఆర్.ఇ ద్వారా 30% శాతం కేంద్రం ఆర్థిక సహాయం సి.ఎఫ్.ఏ అందించబడుతుంది, మిగిలిన నిధులు రైతుపై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సమకూర్చబడతాయి అని తెలియజేశారు,ఈ క్రమంలో గ్రామ సర్పంచ్ కుంట లింగారెడ్డి,వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ పర్మినెంట్ కార్మికుల గుర్తింపు సంఘం యూనియన్ అధ్యక్షులుగా మల్కా రామస్వామి గెలుపు

**మంథని, ( జనంసాక్షి ) :**
అల్ట్రాటెక్ పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ లోని ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ పర్మినెంట్ కార్మికుల యూనియన్ గుర్తింపు సంఘం ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఈ పర్మినెంట్ కార్మికుల గుర్తింపు సంఘం అధ్యక్షులుగా మంథని నియోజకవర్గ పరిధిలోని పాలకుర్తి మండలం కన్నాల సర్పంచ్ మల్కా రామస్వామి 75 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అలాగే జనరల్ సెక్రెటరీ గా మల్కా రామస్వామి ప్యానెల్ నుంచి రమేష్ ప్రసాద్ మోరియా 88 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఈ సిమెంట్ ఫ్యాక్టరీ పర్మినెంట్ కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికల్లో మూడు ప్యానల్స్ బరిలో నిలువగా.. మొత్తం 307 ఓట్లకు గాను అధ్యక్ష బరిలో నిలిచిన మల్క రామస్వామికి 116 ఓట్లు, బయ్యపు మనోహర్ రెడ్డికి 91 ఓట్లు, నల్ల మనోహర్ రెడ్డికి 48 ఓట్లు వచ్చాయి. అలాగే ప్రధాన కార్యదర్శిగా బరిలో నిలిచిన రమేష్ ప్రసాద్ మోరియా కు 173 ఓట్లు, పోతుల ప్రసాద్ కు 85 ఓట్లు, ఆందాసి శ్రీనివాస్ కు 48 ఓట్లు వచ్చాయి. మల్కారామస్వామి ప్యానెల్ అధ్యక్ష, జనరల్ సెక్రెటరీ స్థానాలను కైవసం చేసుకోవడంతో వారి అనుచరులు, అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. నూతన అధ్యక్షు లు గా గెలుపొందిన మల్కా రామస్వామి తో పాటు ప్రధాన కార్యదర్శి రమేష్ మోరియా లను కాంగ్రెస్ నాయకులు ఫీట్ల గోపాల్ పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ గా కరటూరి సత్యనారాయణ

**ఎడపల్లి, మే 7 ( జనంసాక్షి ) :**
ఎడపల్లి మండలం జైతాపూర్ సహకార సంఘం చైర్మన్ గా కరటూరి సత్యనారాయణ గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. కోర్టు ఆదేశాల మేరకు తిరిగి చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న చైర్మన్ కరటూరి సత్యనారాయణ మాట్లాడుతూ, రైతుల సేవ చేసే భాగ్యం మరోసారి కలిగినందుకు హర్షం వ్యక్తం చేశారు. రైతాంగ సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేసి రైతుల వెన్నంటే ఉంటానని కరటూరి సత్యనారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం కార్యదర్శి కృష్ణ, సహకార సంఘం డైరెక్టర్లు, గ్రామస్తులు ఉన్నారు.

## అంజన్న ఆలయంలో తిరుమంజనం నిర్వహణ

**మల్యాల మే 7 (జనంసాక్షి)**



పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా గురువారం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో తిరుమంజనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారిమూలవిరాట్టును పవిత్ర వస్త్రంతో కప్పి ఆలయ శుద్ధి కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఉత్సవ మూర్తులను శుద్ధి చేసి, సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర "పరిమళ" జలాన్ని ఆలయమంతటా సంప్రోక్షణం చేసి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజలు,నైవేద్య కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానాచారి కపిందర్,ఉప ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్,అభిలాష్,లక్ష్మణ్ ప్రసాద్, అరుణ్ కుమార్ తదితర అర్చకులు పాల్గొన్నారు.



## బోధన్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా తూము శరత్ రెడ్డి

**బోధన్ మే 7 జనంసాక్షి**
బోధన్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా 25వ వార్డు కౌన్సిలర్ తూము శరత్ రెడ్డిని నియమిస్తూ గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నగేష్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రభుత్వ ముఖ్య సలహాదారులు బోధన్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రోద్దుటూరి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్ రెడ్డి చేతుల మీదుగా బోధన్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా నియామక పత్రాన్ని అందుకన్నారు. ఈ మేరకు నేడు బోధన్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి కాంగ్రెస్ పార్టీ బోధన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నియమిక పత్రాన్ని బోధన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాషా మొయినుద్దీన్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ ల ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది నన్ను బోధన్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా నియమించినందుకు ప్రభుత్వ ముఖ్య సలహాదారులు బోధన్ నియోజకవర్గం శాసనసభ్యులు ప్రోద్దుటూరి సుదర్శన్ రెడ్డికి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటేపల్లి నగేష్ రెడ్డికి తూము శరత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ గ్రామ పంచాయత్ ఎంప్లాయిస్ జేఏసీ క్యాలెండర్ ఆవిష్కరణ

**మంథని, ( జనంసాక్షి ) :**



మేడే ఉత్సవాల సందర్భంగా గురువారం పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయత్ ఎంప్లాయిస్ జేఏసీ క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాము చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినట్లు జేఏసీ చైర్మన్ సాదుల శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్థాయి పరిపాలనలో పంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు నరేష్ కుమార్, సంతోష్, పంపు ఆపరేటర్ మేడగోని శ్రీనివాస్, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో ఉద్రిక్తతలు

**✹ పోలీసుల వలయంలో హుజురాబాద్**

**✹ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ముట్టడించేందుకు యత్నించిన బిజెపి శ్రేణులను అడ్డుకున్న పోలీసులు**

**హుజురాబాద్, మే 7 (జనం సాక్షి ) :**
హుజురాబాద్ నియోజకవర్గంలో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. నిన్న మొన్నటి వరకు కేవలం సవాళ్లు, ప్రతిసవాళ్లకే పరిమితమైన నేతల తీరు..ఇప్పుడు దాడులు, ప్రతిదాడుల పర్వానికి దారితీయడంతో హుజురాబాద్ గడ్డపై ఉద్రిక్తత పరాకాష్టకు చేరింది. కేంద్రమంత్రి బండి సంజయ్ పై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో కార్చిచ్చు రాజేశాయి. ఈ సెగ ఇప్పుడు హుజురాబాద్ ను చుట్టుముట్టే అవకాశముంది. కరీంనగర్ లోని మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయం వేదికగా జరిగిన హైడ్రామా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అక్కడ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారు అద్దాలు ధ్వంసం చేయడం, పూలకుండీలు పగలగొట్టడంతో బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది. పోలీసులు కౌశిక్ రెడ్డిని అతి కష్టం మీద అక్కడి నుంచి సురక్షితంగా తరలించినప్పటికీ, బీజేపీ శ్రేణులు శాంతించలేదు. ఈ హుజురాబాద్ కు తరలిరావాలని కాపాయ



దళం పిలుపునివ్వడంతో అధికార యంత్రాంగం ఉలిక్కిపడింది. నేపథ్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఇప్పుడు పోలీసుల వలయంలో ఉంది. ఎక్కడికక్కడ నిఘా ఏర్పాటు చేసి, ఎవరూ దరిదాపుల్లోకి రాకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. బలగాలను, అదనపు పోలీస్ ఫోర్సు స్థానిక పోలీసులతో పాటు స్పెషల్ పార్టీ హుజురాబాద్ కు రప్పించారు. నియోజకవర్గంలోని ప్రతి దాదాపు అడుగును పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. బయటి వ్యక్తులు పట్టణంలోకి రాకుండా నిఘా పెట్టారు.ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ను ముట్టడించేందుకు యత్నించిన బిజెపి శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. గొడవలు సృష్టించే అవకాశం ఉన్న ఇరు పార్టీల ముఖ్య నేతల కదలికలపై నిఘా ఏర్పాటు చేశారు.

## బండి సంజయ్ కి పెద్ద హనుమాన్ జయంతికి ఆహ్వానం

**మల్యాల మే 7 (జనం సాక్షి)**
కేంద్ర హోమ్ సహాయక శాఖ మంత్రి బండి సంజయ్ ను గురువారం కొండగట్టు దేవస్థానం ఈవో ఎస్ అంజనారెడ్డి కరీంనగర్ లోని క్యాంపు కార్యాలయంలో కలసి ఆహ్వాన పత్రికను అందజేసి మే 10 తేదీ నుండి 12 వ తేది జరిగే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ గుండి హరిహర్నాథ్,ఉప ప్రధాన అర్చక చిరంజీవి,ముఖ్య అర్చక లక్ష్మణ్ ప్రసాద్ సూపరింటెండెంట్ ఉపాద్యాయుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# విపత్తుల సన్నద్ధతపై మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**నిజామాబాద్ అర్బన్ మే 07 జనంసాక్షి:** ప్రకృతి విపత్తులు, వరదలు సంభవించిన సమయాలలో చేపట్టాల్సిన తక్షణ చర్యలపై అవగాహనతో పాటు సన్నద్ధతను మరింత పెంపొందించేందుకు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ సహకారంతో ఈ నెల 18న జిల్లా స్థాయిలో ప్రయోగాత్మకంగా నిర్వహించనున్న మాక్ ఎక్సర్ సైజ్ ను పకడ్బందీగా నిర్వహించాలని ఉన్నతాధికారులు సూచించారు. మాక్ ఎక్సర్ సైజ్ కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్లపై గురువారం ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించగా, నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మాక్ డ్రిల్ నిర్వహణకు నిర్ణీత ప్రణాళిక, ఆయా శాఖల బాధ్యతలు, అగ్ని ప్రమాదం సంభవించిన వెంటనే చేపట్టాల్సిన తక్షణ చర్యలు, సమన్వయం, సమాచార వ్యవస్థ, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై



అధికారులకు మార్గనిర్దేశం చేశారు. మాక్ డ్రిల్‌ను ఈ నెల 18న నిర్వహించాలని సూచించారు. విపత్తులు, వరదలు, ఊహించని రీతిలో ప్రమాదాలు జరిగిన సమయంలో ఎలా స్పందించాలి, ఆస్తి, ప్రాణనష్టం నివారించేందుకు ఏవిధమైన చర్యలు తీసుకోవాలి, వివిధ శాఖల మధ్య సమన్వయం ఎలా ఉండాలి అనే అంశాలపై ఈ మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా ప్రయోగాత్మకంగా అవగాహన కలుగుతుందని, విపత్తులను ఎదుర్కొనే విషయంలో సన్నద్ధత ఏ మేరకు కలిగి ఉన్నామనేది అవగతం అవుతుందని అన్నారు. గతేడాది భారీ వర్షాలు కురిసిన సందర్భంగా ఆయా జిల్లాలలో పలు గ్రామాలు వరద ప్రభావానికి లోనయ్యాయని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఇలాంటి విపత్తులు మళ్లీ ఏర్పడితే వాటిని సమర్ధవంతంగా ఎదుర్కొని, ముంపు ప్రాంతాల ప్రజలను కాపాడడం, సురక్షిత ప్రాంతాలకు తరలించి, పక్కాగా సహాయక చర్యలు చేపట్టేందుకు మాక్ ఎక్సర్ సైజ్ దోహదపడుతుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మాక్ ఎక్సర్ సైజ్ ను పకడ్బందీగా, విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లతో సంసిద్ధంగా ఉండాలని సూచించారు. కాగా, మాక్ ఎక్సర్ సైజ్ ను ప్రయోగాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డీఓ రాజేంద్ర కుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మాజీ చీఫ్ విప్ దంపతులకు పుట్ట మధు దంపతుల సత్కారం

**మంథని, ( జనంసాక్షి ) :**
ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ బాస్కర్ దంపతులకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ శైలజ దంపతులు చిరు సత్కారం అందజేశారు. గురువారం రామగిరి మండలం సెంటనరీ కాలనీలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన మాజీ చీఫ్ విప్ దంపతులను పుట్ట మధూకర్ తన నివాసానికి ఆహ్వానించారు. ఈ క్రమంలో మంథని పట్టణంలోని రాజగృహాకు వచ్చిన వినయ్ బాస్కర్ దంపతులు తేనేటి విందు స్వీకరించిన అనంతరం సత్కరించారు.

# మోడీ సభను విజయవంతం చేయాలి

### బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు శివాజీ..

**గోదావరిఖని, జనంసాక్షి :**
మోడీ సభను విజయవంతం చేయాలని ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాసిపేట శివాజీ తెలిపారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం సుమారు 7,823 కోట్ల రూపాయల నిధులను వెచ్చించిందని, ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 10వ తేదీన హైదరాబాద్‌కు రానున్నారని బిజెపి ప్రతినిధులు వెల్లడించారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో సాయంత్రం 6 గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా కాకతీయ టెక్స్‌టైల్ పార్క్ (రూ. 1,965 కోట్లు), ఎయిమ్స్ బీబీనగర్ (రూ. 2,000 కోట్లు) వంటి ప్రాజెక్టులతో పాటు కాగజ్‌నగర్ – విజయవాడ హైవేను ప్రధాని ప్రారంభించనున్నారు. అలాగే ములుగులోని సమ్మక్క–సారక్క వర్సిటీని వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఈ సభను విజయవంతం చేసేందుకు



రామగుండం నియోజకవర్గం నుండి భారీ ఎత్తున ప్రజలు, మహిళలు, పార్టీ శ్రేణులు తరలివెళ్లనున్నారని, వారి కోసం మే 10న ఉదయం ప్రత్యేక రైలును ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. తెలంగాణలో బిజెపికి ఉన్న ఆదరణను ఈ సభ ద్వారా చాటిచెప్పడమే తమ లక్ష్యమని వారు స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో పెద్దపెల్లి జిల్లా మాజీ కార్యదర్శి, బిజెపి రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య, పిడుగు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మాలలో ఉన్న యువకుడు మల్లారెడ్డిపేట కోనేటిలో మునిగి మృతి..

**గంభీరావుపేట ఏప్రిల్ 07(జనంసాక్షి)**



రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండల పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గ్రామంలోని బుధవారం అర్ధరాత్రి హనుమాన్ దేవాలయం ముందున్న కొలనులో పడి హనుమాన్ దీక్షలో ఉన్న ఓ యువకుడు మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం అచ్చాయపల్లి గ్రామానికి చెందిన నీరాడి వినయ్ (16), సిద్దిపేటలోని తన అమ్మమ్మ వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలోనే హనుమాన్ దీక్ష తీసుకున్న వినయ్, మరో ఎనిమిది మంది తోటి స్వాములతో కలిసి మల్లారెడ్డి పేట లోని హనుమాన్ ఆలయ దర్శనానికి వచ్చాడు. ఆలయ ప్రాంగణంలోని కొలనులో స్నానం చేసేందుకు దిగిన వినయ్కు ఈత రాకపోవడంతో ఒక్కసారిగా నీటిలో మునిగిపోయాడు. గమనించిన తోటి వారు కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకపోయింది. వినయ్ నీటిలో మునిగి ప్రాణాలు విడిచాడు. మృతదేహాన్ని వెలికి తీసి శవ పరీక్ష నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం..

## బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో దాడిని ఖండించిన మార్కుఫేడ్ మాజీ చైర్మన్ బాపురెడ్డి

**కథలాపూర్ మే 7(జనంసాక్షి)**



కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంపై జరిగిన పిరికిపంద దాడిని తీవ్రంగా ఖండించిన కథలాపూర్ మండలం భూషరావుపేట గ్రామానికి చెందిన మాజీ మార్క్ ఫెడ్ ఛైర్మెన్ లోక బాపు రెడ్డి. కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంలోకి చొరబడి, అక్కడున్న వాహనాలను, ఆఫీసు సామాగ్రిని ధ్వంసం చేయడం అత్యంత హేయమైన చర్య. పట్టపగలు గుండాల మాదిరిగా బీభత్సం సృష్టించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ అనుచరుల తీరును నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఒక కేంద్ర మంత్రి స్థాయి వ్యక్తి అండ చూసుకుని ఇలాంటి దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి అశాంతిని ప్రేరేపించడం సిగ్గుచేటు. బీఆర్ఎస్ నేతలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, సీఎం రేవంత్ రెడ్డికి బి–టీంగా మారిన బండి సంజయ్ తన రాజకీయ ఉనికి కోసం ఈ దాడులను ఉసిగొల్పుతున్నారు. కళ్ళముందే ఇంత దౌర్జన్యం జరుగుతున్నా పోలీసులు చోద్యం చూడటం వెనుక ఆంతర్యమేమిటి? శాంతిభద్రతలను కాపాడటంలో విఫలమైన పోలీసుల తీరుపై ఉన్నతాధికారులు సమాధానం చెప్పాలి. ఖబడ్దార్ బండి సంజయ్. కరీంనగర్ ప్రజల కోసం చేసిందేమీ లేని మీరు, కేవలం దాడులతో భయపెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోం. దాడులతో బీఆర్ఎస్ గొంతును నొక్కలేరని గుర్తుంచుకోండి. తక్షణమే ఈ దాడికి పాల్పడిన నిందితులను గుర్తించి, వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను. కరీంనగర్ ప్రజలు ఈ అరాచక రాజకీయాలను గమనిస్తున్నారు, త్వరలోనే మీకు తగిన బుద్ధి చెబుతారు.

# అరుతడి పంటలతోనే అధిక లాభాలు

### పిజెటిఎయు వారి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో రైతులకు అవగాహన..

**చిగురుమామిడి మే07(జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గల వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో రైతులకు మేలైన సాగు పద్దతులపై అవగాహన కల్పించడం తో పాటు, వానాకాలం సాగుకు రైతులను సమాయత్తం చేసేందుకు వ్యవసాయ శాఖ వారితో కలిసి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే వినూత్న కార్యక్రమాన్ని శుక్రవారం బొమ్మనపల్లి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథి గా విచ్చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 27నుండి మే 23వరకు కొనసాగే ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా వ్యవసాయ విజ్ఞానాన్ని నేరుగా క్షేత్రస్థాయిలోకి తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. కావున శాస్త్రవేతలు సూచనలు పాటించి అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కరీంనగర్ కోఆర్డినేటర్ డా.బి.హరిక్రిష్ణ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంతోపాటు కొన్ని అంశాలైన వరికి బదులుగా ఆరుతడి పంటల సాగు చేసినప్పుడు భూగర్బ జలాలు లభ్యత పెరుగుదల, వరిని ఎకపంటగా పండించే ప్రాంతాలలో భూగర్భ జలాల యొక్క లభ్యత తరుగుదల ఉంటుందని తెలిపారు. రైతులు అవసరం మేరకు యూరియా వాడకం పంట వ్యర్థాలు కలియ దున్నడం ద్వారా నేల తల్లి ఆరోగ్యాన్ని కాపాడండి అని తెలిపారు. తదుపరి శాస్త్రవేత్త డా. ఉమారాణి మార్కెట్లో గిరాకీ ఉన్న వరి రకాలు సాగు, అవసరం మేరకే రసాయనల వాడకం, పంట మార్పిడి, సేంద్రియ వ్యవ సాయనీ, పర్యావరణ సంరక్షణ అనే విషయాలు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మానకొండూరు వ్యవసాయ సహా సంచాలకులు ఎన్. శ్రీధర్ వరికి బదులుగా ప్రత్యామ్నాయ ఇతర ఆరుతడి పంటల సాగు, నానో ఎరువుల వాడకం గురించి తెలియ జేశారు. తర్వాత శ్రీ ఛత్రునాయక్, పిడి ఆత్మ విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు. విద్యుత్ శాఖ ఏఈ ఇనీదుర్తి, అన్వేష్ మాట్లాడుతూ వ్యవసాయ క్షేత్రాలలో సౌర విద్యుత్ ఉత్పత్తి, వినియోగం గురించి వివరించారు. తదుపరి మండల ఉద్యాన అధికారి మంజువాణి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు, పందిరి సాగు, బిందు సేద్యం గురించి అవగాహన కలిగించారు. ఆ తర్వాత నెల రోజుల పాటు జిల్లాలో వివిధ గ్రామాలలో



జరిగే ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని గ్రామ సర్పంచ్ కొంకట మౌనిక, రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్ సూచించారు. అలాగే ఈ కార్యక్రమానికి విచ్చేసిన మండల వ్యవసాయ అధికారి తాటిపల్లి పున్నం చందర్ రెడ్డి, వ్యవసాయం లో డ్రోన్ ల ఉపయోగంపై అవగాహన కల్పించారు. పిమ్మట అభ్యుదయ రైతు ప్రవీణ్ మాట్లాడుతూ వేసవిలో నువ్వు సాగులో వారి అనుభవాలను తోటి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అఖిల, సతీష్, ప్రణయ్, అంజలి, అభ్యుదయ రైతులు సుమారు 165మంది పాల్గొని విజయవంతం చేసారు.

# పేదల సొంతింటి కలలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- టెక్రియాల్‌లో ఘనంగా ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు
- నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించటమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ



**కామారెడ్డి ప్రతినిధి మే 7(జనంసాక్షి)**
కామారెడ్డి పట్టణంలోని టెక్రియాల్ గ్రామం లో లో నిర్మించిన ఇంద్రమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన గృహప్రవేశం చేసిన లబ్ధిదారులను అభినందించారు. ఈ సందర్భంగా కుటుంబాలకు వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతిల్లు లేక అద్దె ఇళ్లలో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఇప్పుడు ఇంద్రమ్మ ఇళ్ల పథకం ద్వారా గౌరవప్రదమైన జీవనం అందుతోందన్నారు. ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఒక భద్రత, ఒక ఆత్మగౌరవం. ఆ గౌరవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అందించేందుకు కట్టుబడి ఉంది అని పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల మంజూరు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపుతున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇళ్లు అందజేస్తూ సొంతింటి కలలను నిజం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని స్పష్టం చేశారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో సమాన ప్రాధాన్యతతో ఇళ్ల నిర్మాణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలు మహిళల ఆర్థిక సాధికారత కోసం మహాలక్ష్మి పథకం, రైతులకు రైతు భరోసా, ఉచిత విద్యుత్, గృహ వినియోగదారులకు 200 యూనిట్ల ఉచిత కరెంట్, రూ.500కే గ్యాస్ సిలిండర్, యువతకు ఉపాధి అవకాశాలు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని అన్నారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి హామీని అమలు చేస్తున్నామని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఐరేని సందీప్ , గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమా శ్రీనివాస్, కౌన్సిలర్ లలిత చిట్టిబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పండ్ల రాజు , రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ ఇలియాస్ , గంప ప్రసాద్, పాత దివ్య, రవి పాటిల్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, మహిళా నాయకులు, యువజన విభాగ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు వివాహ ఆహ్వానం

**సిరికొండ , మే 7 (జనంసాక్షి):**
గౌరవనీయులైన తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారిని సిరికొండ మండల కిసాన్ కేత్ అధ్యక్షులు గాదరి నర్సారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తన కుమారుని వివాహానికి ఆహ్వానించారు. ఈ నెల 11వ తేదీన ఎల్.ఎన్.ఆర్. కన్వెన్షన్‌లో జరగనున్న వివాహ మహోత్సవానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని కోరారు. దీనికి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ, వివాహ వేడుకకు హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు. అలాగే వధూవరులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు.




## వర్షాకాల సన్నద్ధతపై జిల్లా స్థాయి సమీక్ష, ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణ

**కామారెడ్డి ప్రతినిధి, మే 07 (జనంసాక్షి)**
రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదల నివారణ, విపత్తు నిర్వహణ చర్యలపై రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులతో రాష్ట్ర స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించింది. ఈ సమావేశంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొని, జిల్లాలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, వరదల సమయంలో సమర్థవంతమైన స్పందన, విపత్తు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు.వర్షాకాల సన్నద్ధతలో భాగంగా కామారెడ్డి జిల్లాలో 2026 మే 18న జిల్లా స్థాయి ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మున్సిపల్ పరిపాలన, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా శాఖలతో పాటు ఇతర అత్యవసర సేవల విభాగాలు పాల్గొంటాయి.ఈ మాక్ ఎక్సర్‌సైజ్ ద్వారా శాఖల మధ్య సమన్వయం, అత్యవసర పరిస్థితుల్లో స్పందన విధానాలు, ప్రజల తరలింపు ప్రక్రియ, రక్షణ చర్యలు, సహాయక కార్యక్రమాలు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, వరదల సమయంలో చేపట్టాల్సిన మొత్తం సన్నద్ధతను పరీక్షించనున్నారు.జిల్లా ప్రజలు ఫ్లడ్ మాక్ ఎక్సర్‌సైజ్ నిర్వహణ సమయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఇది ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే సన్నద్ధత కార్యక్రమం మాత్రమేనని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జిల్లా అటవీ అధికారి

**కామారెడ్డి ప్రతినిధి, మే 07 (జనంసాక్షి):** ఆసిఫాబాద్ జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించి బదిలీపై కామారెడ్డి జిల్లా అటవీ శాఖ అధికారిగా నియమితులైన నీరజ్ కుమార్ టిబ్రీవల్, ఐఎఫ్ఎస్ గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



అనంతరం జిల్లాలో అటవీ సంరక్షణ, వనమహోత్సవ కార్యక్రమాల నిర్వహణ, వన్యప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

## బిఎంఎస్ 29వ ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయాలి..

### - బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య విజ్ఞప్తి..

**గోదావరిఖని, జనంసాక్షి:**
సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్ )కేంద్ర కార్యాలయం గోదావరిఖని రామగుండం ఏరియా.ఎ ముఖ్య కార్యకర్తల సమావేశం యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతు జూన్ 7వ తేదిన భూపాలపల్లి లో జరుగు 29వ ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేసినారు. మహాసభలలో సింగరేణి పరిశ్రమ పరిరక్షణ కార్మిక హక్కుల సంరక్షణ రాష్ట్ర, దేశ ప్రగతిపై సుధీర్ఘంగా చర్చించి ప్రధాన సమస్యల పైన తీర్మానాలు చేయనున్నామని తెలిపినారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనం నుండి వివిధ ప్రాంతాల నుండి రావలసిన విద్యుత్తు బొగ్గు బకాయిలు సుమారు రూ.51,149వేల కోట్లు,× తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ సంస్థలు, మహారాష్ట్ర స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్, కర్ణాటక పవర్ కార్పొరేషన్ లిమిటెడ్, తమిళనాడు స్టేట్ పవర్ డిస్ట్రిబ్యూషన్ లిమిటెడ్, టిఎస్పిసిసి తెలంగాణ స్టేట్ పవర్ కోఆర్డినేషన్ కమిటీ ఎలక్ట్రిసిటీ, సంస్థల నుండి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించుటకు చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేసినారు. ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.కోల్ ఇండియా మాదిరిగా అలవెన్స్ లపై ఆదాయ పన్ను రియంబర్స్ మెంటు సింగరేణిలో చెల్లించాలని తీర్మానించనున్నామని తెలిపినారు.ప్రతి కార్మికునికి సొంత ఇంటి కల అమలుపరచుటకు చర్యలు తీసుకునే విధంగా తీర్మానించనున్నామని తెలిపారు. గతంలో సింగరేణి సంస్థ నిర్వహించిన కార్పొరేట్ మెడికల్ బోర్డు యధావిధిగా కొనసాగించుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని, సంవత్సరాల తరబడి కొనసాగుతున్న మారుపేర్ల మార్పిడి సమస్యపై పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తీర్మానించున్నామని తెలిపినారు. సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా మాదిరిగా హాయ్ పవర్ కమిటీ వేతనాలు అమలు చేయుటకు చర్యలు తీసుకునే విధంగా ఆందోళన కార్యక్రమాలు రూపొందిస్తామని తెలిపినారు. కల్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న సాయవేణి సతీష్ ఏరియా కార్యదర్శి, గంగిశెట్టి నరసింహులు ఏరియా ట్రెజరర్, మేడ రామ్మూర్తి,బోడకుంట రాజేశం,పిట్ కార్యదర్శులు పల్లె శ్రీనివాస్,తాట్ల లక్ష్మయ్య, పెంచాల వెంకటస్వామి, వేల్పుల లక్ష్మణ్,తుమ్మ గట్టయ్య, పుప్పాల నాగేంద్రప్రసాద్, బొజ్జపల్లి నాగరాజు,మేడ అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## విరిగిపడిన చెట్లను తొలగించిన పోలీసులు



**పిట్లం మే 07(జనంసాక్షి)**
పిట్లం మండల పరిధిలోని భారీగా వేస్తున్న ఈదురు గాలులకు రాంపూర్ గ్రామం వద్ద ప్రధాన దారి పై చెట్లు విరిగిపడ్డాయి. రవాణా వ్యవస్థకు తీవ్ర అంతరాయం కలిగించింది. విషయం తెలుసుకున్న పిట్లం ఎస్ ఐ ఆంజనేయులు ఘటన స్థలాన్ని చేరుకొని రోడ్డుపై చెట్లను తొలగించి వాహనాలు రాకపోకలకు అంతరాయం కలగకుండా చేశారు. వెంటనే స్పందించిన పోలీస్ సిబ్బందికి ప్రజలు అభినందనలు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న సిబ్బందిని సన్మానించిన ఎస్ ఐ

**పిట్లం మే 07 (జనంసాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో విధులు కానిస్టేబుల్ ను ఇతర ప్రాంతాలకు బదిలీ చేశారు. బదిలీపై వెళు ‍్న సిబ్బందిని ఎస్ ఐ ఆంజనేయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రమశిక్షణతో సమర్థవంతంగా విధులు నిర్వహించారని, ఇదే స్ఫూర్తితో బదిలీపై వెళ్తున్న ప్రాంతాలలో కూడా బాగా పనిచేసే మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్ ఐ ఆంజనేయులు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మద్దతు ధరకు రైతులు ధాన్యాన్ని అమ్ముకొని లాభాలు పొందండి

**ఎల్లారెడ్డిపేట, మే 07, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతు వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ షేక్ సాబేరా బేగం మాట్లాడుతూ మద్దతు ధరకు రైతులు ధాన్యాన్ని అమ్ముకొని లాభాలు పొందాలని, రైతులు తాము పండించిన పంటను తేమశాతం 17 శాతం మించకుండా చూసుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు తమ వరి ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు. పత్తి రైతన్నలకు పత్తిపై ఎటువంటి నీళ్లు చెల్లరాదని నీళ్ళు చల్లడం వలన రంగు మారి నాణ్యత దెబ్బతింటుం దని తేమశాతం 8 నుంచి 12 శాతం వరకు పత్తిని మాత్రమే కొనుగోలు చేయ



బడుతుందని విజ్ఞప్తి చేశారు. రైతులకు ఈనామ్ ప్రాముఖ రైతన్నలతో పండించిన వ్యవసాయ ఉత్పత్తులను డిజిటల్ ప్లాట్ ఫారం పై ఏప్రిల్ 14, 2016లో ప్రారంభించారని దీని ద్వారా వ్యాపారస్తుల గుత్తాధిపత్యం తగ్గి రైతులకు ఎక్కువ ధర లభిస్తుందని అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరం వినియోగించు కోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బొప్పాపూర్ గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాటి రామిరెడ్డి, ఎల్లారెడ్డిపేట మండల ఫ్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, పాలకవర్గ సభ్యులు, గ్రామ సర్పంచ్, ఎల్లారెడ్డిపేట మండల అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ప్రజా ప్రతినిధులు, బ్యాంక్ మేనేజర్లు,రైతులు, హమాలీలు పాల్గొన్నారు.



## ఓటమి రేపటి గెలుపుకు నాంది

### - పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

సుల్తానాబాద్,మే 07(జనంసాక్షి) : ఓటమి రేపటి గెలుపుకు నాంది అని, గెలుపే లక్ష్యంగా యువత క్రీడల్లో రాణించాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం కీర్తిశేషులు అల్లాడి అరవిందరావు స్మారకార్థం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన సుల్తానాబాద్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు గత 13 రోజులుగా నిర్వహించగా,గురువారం జరిగిన ఫైనల్ లో రాహెల్ కింగ్స్ విన్నర్స్ గా మెమొంటో తో పాటు, రన్నర్ గా యంగ్ స్టార్ టీం నిలువగా, మొదటి బహుమతి లక్ష రూపాయలు రెండో బహుమతి 50 వేల రూపాయలు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమం గరేపల్లి సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, అల్లాడి వెంగళరావు ఆధ్వర్యంలో తమ సొంత ఖర్చులు ఐదు లక్షలు వెచ్చించి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు దీకొండ భూమేష్, గుడు గుల సతీష్,స ట్టు ఉత్తమ కుమారి, కర్రె కవిత కుమార్,పారుపల్లి గణపతి,సూర శ్యామ్,తాళ్లపల్లి మనోజ్ గౌడ్,క్యా చంద్రమౌళి,బోయిని రాజమల్లయ్య, కుమార్ కిషోర్,మోరపల్లి మోహన్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి, రాజు,సాజిద్,తదితరులు పాల్గొన్నారు.



## కాట్నపల్లిలో రైతు వారకార్యక్రమం

**సుల్తానాబాద్,మే 07(జనంసాక్షి) :** 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక రైతువారముకార్యక్రమం లో భాగంగా, మండలంలోని కాట్నపల్లి,రైతు వేదిక వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల తో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్, హాజరై వరి కోసిన తర్వాత కొయ్య కాలు కలబెట్టడం ద్వారా వాయు కాలుష్యం తో పాటు భూమి యొక్క సారం దెబ్బతింటుందని, రైతులు వరి కోసిన తర్వాత మల్చార్ సహాయంతో గడ్డిని తిరిగి భూమిలో కలిసేటట్టు చేయడం ద్వారా పోషకాలు తర్వాత వేసే పంటకు ఉపయోగ పడతాయని సూచించారు.కృషి విజ్ఞాన కేంద్రం రామగిరిఖిల్ల శాస్త్రవేత్త డాక్టర్ వెంకన్న మాట్లాడుతూ వరిలో రసాయన ఎరువుల వాడకం తగ్గిస్తూ సేంద్రియ ఎరువులైన వర్మికంపోస్ట్ వంటి ఎరువులు వాడటం ద్వారా భూసారం పరిరక్షించ వచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్, మండల వ్యవసాయ అధికారి పైడితల్లి ఏ ఈ ఓ లు పద్మ,రాజు,హార్టికల్చర్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్, రైతులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపాలిటీ కార్యవర్గ సమావేశం

### - ప్రధానమంత్రి శ్రీనరేంద్ర మోదీ భారి బహిరంగ సభను విజయవంతం చేయండి

**సుల్తానాబాద్,మే 07(జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం గురువారం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన నిర్వహించబడింది.ఈసమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, ప్రజలతో మరింత సాన్నిహిత్యం పెంపొందించే అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా బీజేపీ జాతీయ అధ్యక్షులు శ్రీనితిన్ నబిన్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే గుజ్జులా రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి పిలుపు మేరకు ప్రతి నెల మొదటి వారంలో పట్టణ కార్యవర్గ సమావేశం ఏర్పటు చేసి భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించడం జరుగుతుందని,అదేవిదంగా ప్రియమైన ప్రధానమంత్రి మూడవ సారి ప్రధానిగా అయిన తరువాత మొదటి సారిగా తెలంగాణ వస్తున్న సందర్భంగా ఈ నెల 10న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దాదాపు రూ.7000 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన అనంతరం నిర్వహించనున్న ప్రజా గ్రహ సభను ఘన విజయవంతం చేయాలని నిర్ణయించారు.ఈ భారీ సభకు



మున్సిపాలిటీలో అన్ని వార్డ్ ల నుండి బూత్ ల నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు అన్ని మోర్చాల సభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు కొమ్ము తిరుపతి యాదవ్, మాజీ సర్పంచ్ దళిత అధ్యక్షులు లంక శంకర్, వాణిజ్య సేల్ కన్వీనర్ ఎల్లంకీ రాజన్న, ఎనగందుల ఎల్లయ్య, బిజెపి కౌన్సిలర్ కందునూరి సమత కుమార్, ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు గజభింకర్ పవన్, బూసరపు సంపత్, జిల్లా ఓబిసిమోర్చా ఉపాధ్యక్షులు చిట్టవేణి సదయ్య, కోశాధికారి రామిడి రవీందర్, దళిత మోర్చా అధ్యక్షులు ఇనుగుల శ్రీనివాస్,కావేటి లచ్చన్న, పోచంపల్లి ఈశ్వర్, చింటూ,సాయి, తదితరులున్నారు.

## హనుమాన్ మాలాదారులకు భిక్ష వడ్డించిన బిజెపి సీనియర్ నేత గుర్రాల మల్లేశం లావణ్య దంపతులు

**సుల్తానాబాద్,మే 07(జనంసాక్షి) :** –మున్సిపల్ పరిధిలోని పూసాల శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో, గురువారం హనుమాన్ మాలాధార భక్తులకు బిజెపి సీనియర్ నేత మాజీ జిల్లా పరిషత్ సభ్యులు గుర్రాల లావణ్య మల్లేశం దంపతులు అన్నదానం (భిక్ష), దాదాపు 100 మందికి ఏర్పాటు చేసి వడ్డించారు. ఈ సందర్భంగా గుర్రాల మల్లేశం



లావణ్య మాట్లాడుతూ హనుమాన్ జయంతిని భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవాలని, హనుమాన్ దయవల్ల పెద్దపల్లి నియోజకవర్గ అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని గుర్రాల మల్లేశం లావణ్య కోరారు. హనుమాన్ పెద్ద జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడానికి తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల దారులతోపాటు వేగోళం అబ్బయ్య గౌడ్, అమిరిశెట్టి రాజలింగంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతనఆర్టీసీ బస్సును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ఆర్టీసీ బస్సును ప్రారంభించిన సర్పంచ్ ఉప్పు లక్ష్మి




**సుల్తానాబాద్,మే 07 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం మంచరామి గ్రామం నుండి కరీంనగర్ కు ఏర్పాటుచేసిన నూతన బస్సును ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని మంచరామి సర్పంచ్ ఉప్పు లక్ష్మి,సూచించారు. గురువారం,సుల్తానాబాద్ మండలంలోని మంచిరామి గ్రామం నుండి కరీంనగర్‌కు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సును గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మీ తిరుపతి రిబ్బన్ కట్ చేసి మంచిరామి బస్ స్టాండ్‌లో ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి మాట్లాడుతూ, మంచరామి గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లాగా, వెంటనే స్పందించి నూతన ఆర్టీసీ బస్సును మంజూరు చేయించినందుకు మంచరామి గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సర్పంచ్ ఉప్పు లక్ష్మీ తెలిపారు. ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడేలా ఈ బస్సు సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ పట్టణ బిజెపి దళిత మోర్చా అధ్యక్షునిగా ఇనుగాల శ్రీనివాస్ నియామకం

**సుల్తానాబాద్, మే 07 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ సుల్తానాబాద్ పట్టణ దళిత మోర్చా అధ్యక్షునిగా ఇనుగాల శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు సుల్తానాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు గురువారం అధికారికంగా ప్రకటించి నియామక పత్రం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఇనుగాల శ్రీనివాస్ మాట్లాడుతూ,నాపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు, పెద్దపల్లి మాజీ శాసన సభ్యులు గుజ్జుల రామకృష్ణ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ రావు, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, ఉపాధ్యక్షులు సౌదరి



మహేందర్,జిల్లా మాజీ దళిత మోర్చా అధ్యక్షులు లంక శంకర్, కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, బిజెపి కౌన్సిలర్ కందునూరి సమత కుమార్, వాణిజ్య సెల్ అధ్యక్షులు ఎల్లంకి రాజన్న జిల్లా,మండల,పట్టణ స్థాయి బిజెపి నాయకులకు,కార్యకర్తలకు పేరు పేరునా ఇనుగాల శ్రీనివాస్,కృతజ్ఞతలు తెలిపారు.బిజెపి పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తాన న్నారు.ప్రభుత్వ ఫలాలను దళిత వర్గాలకు అందేలా చూడటంతో పాటు, అణగారిన వర్గాల సమస్యలపై పోరాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో బిజెపి జెండాను ఎగురవేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీ క్రమశిక్షణకు లోబడి, నాయకత్వం అప్పగించిన ప్రతి పనిని విజయవంతంగా పూర్తి చేస్తానని తెలిపారు. కాగా ఇనుగాల శ్రీనివాస్,నియామకం పట్ల బిజెపి శ్రేణులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# అంజన్న సేవలో అడిషనల్ ఎస్పీ

## జయంతి ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన



**మల్యాల మే 7 (జనంసాక్షి)**
తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామిని గురువారం అడిషనల్ ఎస్పీ చేతన్ నితిన్ దర్శించుకున్నారు.ఆలయ అధికారులు అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.కొండగట్టు అంజన్నను దర్శించుకున్న జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్

**ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీఎస్పీ**

దర్శనానంతరం అనంతరం ఆలయంలో నిర్వహించనున్న పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను అడిషనల్ ఎస్పీ చేతన్ నితిన్ పరిశీలించారు.భద్రతా ఏర్పాట్లు,ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్,క్యూలైన్లు అంశాలపై అధికారులకు చర్చించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్.అంజనారెడ్డి, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి,సీఐ నీలం రవి తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు

## మునిసిపల్ చైర్ పర్సన్‌కు పలువురి అభినందనలు



**హుజురాబాద్, మే 7 (జనంసాక్షి) :**
హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలో కోతుల బెడదను నివారించేందుకు మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. రోజురోజుకు పెరుగుతున్న కోతుల బెదతతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఏపీ రాష్ట్రం నుంచి కోతులు పట్టే బృందాలను పిలిపించి కోతులను పట్టిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గురువారం పలు వార్డులలో మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని ఆధ్వర్యంలో కోతుల బోనులు ఏర్పాటు చేయించి కోతులను పట్టించారు. గుంపులు గుంపులుగా సంచరిస్తున్న కోతుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇండ్లలోకి దూరి ఆహార పదార్థాలు, వస్తువులను చిందరవందరం చేయడం, ఇంటి మీద గూనపెంకులు తొలగించడం. దాడి చేసి గాయపర్చడం లాంటి సంఘటనలు జరుగుతున్నాయి. కోతుల సమస్య ను తగ్గించాలని ప్రజలు పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఎన్నికల ముందు ఇచ్చిన మాటను నిలబెట్టుకునేందుకు ప్రజల ఇబ్బందులను, కోతుల సమస్యను పరిష్క రించడానికి మున్సిపల్ చైర్ పర్సన్ చేపడుతున్న చర్యలను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ కేసిరెడ్డి లావణ్య నర్సింహా రెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు కొట్టి ఇంట్లోంచి గెంటేసాడని ఆర్డీవో కు ఫిర్యాదు చేసిన తల్లి




**మల్యాల మే 7 (జనంసాక్షి)**
తాటిపెల్లి గ్రామానికి చెందిన కాముని లక్ష్మి(70) అనే వృద్ధ తల్లిని కొడుకు శ్రీనివాస్ కొట్టి ఇంట్లోంచి గెంటి వేశాడని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ సాయం తో ఆర్డీవో కు ఫిర్యాదు చేసింది.లక్ష్మి మాట్లాడుతూ తన భర్త మరణించాడని 6 గురు కొడుకులు ఉన్నప్పటికీ పోషించడం లేదని,అనారోగ్యం తో ఉన్న నాకు ఎలాంటి వైద్య ఖర్చులు పెట్టడం లేదని,మూడవ కుమారుడు శ్రీనివాస్ కొట్టి ఇంట్లోంచి గెంటి వేశాడని న్యాయం చేయాల్సిందిగా కోరింది.హరి అశోక్ కుమార్ సాయంతో జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేస్తానని తెలిపింది.ఫిర్యాదు మేరకు వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం సెక్షన్ 2(ఎ),సెక్షన్ 23 కింద తల్లిని పోషించని కొడుకులపై,తల్లిని కొట్టి ఇంట్లోంచి గెంటివేసిన మూడో కొడుకపై వృద్ధుల సంరక్షణ చట్టము కింద కేసు నమోదు అయినట్లు,తల్లి దండ్రుల ను నిరాధరణ కు గురిచేసే వారికి 6 నెలల జైలు శిక్ష విధించే అధికారం ఆర్డీవో కు ఉందని,తల్లి దండ్రుల నుంచి కొడుకులు తీసుకున్న ఆస్తులను తిరిగి తల్లి దండ్రుల పేరిట మార్చేలా కలెక్టర్ చర్యలు తీసుకుంటారని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు.వృద్ధురాలి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు న్యాయవాది హరి అశోక్ కుమార్,వృద్ధుల చట్టం కాన్సిలియేషన్ అధికారి పి.సి.హన్మంత్ రెడ్డి,ప్రతి నిధులు గౌరి శెట్టి విశ్వనాథం,కే.సత్యనారాయణ,బొబ్బాటి కరుణ తదితరులున్నారు.

# మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా మందాటి రాము యాదవ్



**ఎల్లారెడ్డిపేట, మే 07, (జనంసాక్షి) :**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గురువారం మండల ఉపసర్పంచ్‌ల ఫోరంను ఏకగ్రీవంగా ఎన్నుకోగా రాగట్లపల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ మందాటి రాము యాదవ్ అధ్యక్షునిగా ఎన్నికైయ్యారు. అదేవిధంగా ఉపాధ్యాక్షునిగా గణగోని ధర్మ గౌడ్, దరావత్ లాస్య రమేష్, రమావత్ మోహన్ నాయక్, ప్రధాన కార్యదర్శి బొడ్డు రాజు, క్యాషియర్ గుర్రం విశాక్, సలహాదారులు బండారి బాల్‌రెడ్డి, జి. మోహన్ నాయక్, కార్యవర్గ సభ్యులు కొర్రి అనిల్ కుమార్, గొట్టె శ్రీకాంత్, గోపన్నగారి కొమురయ్య, మందాటి బాబు, మునిగే రేణుక దేవేందర్, జెల్లా ప్రశాంత్‌లు ఎన్నికైయారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట మండల సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్ రావు, సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నర్సింహులు, బుగ్గ రాజేశ్వర తండా సర్పంచ్ అజ్మీరా తిరుపతి నాయక్, దేవునిగుట్ట తండా సర్పంచ్ దరావత్ కళ్యాణ్ నాయక్, మురళీ మోహన్ గౌడ్, గుండాడి వెంకటరెడ్డి, రాజు నాయక్, మాజీ ఎంపిటిసి సింగారం మధు, జంగ అంజిరెడ్డి, ములిగే ప్రమోద్, సింగారం దేవరాజ్‌లు పాల్గొని మండల ఉపసర్పంచ్లుల ఫోరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# స్టాంప్ వెండర్ల దోపిడీకి అడ్డుకట్ట వేయండి.. లేదంటే ఏసీబీ కేసులు తప్పవు!

- ◆ఖనిలో అధిక ధరలకు స్టాంప్ పేపర్ లను అమ్ముతున్న స్టాంప్ వెండర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్..
- ◆ సబ్ రిజిస్ట్రార్ తిరుపతి నాయక్ కు వినతి పత్రం..
- ◆ ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
గోదావరిఖనిలో స్టాంప్ పేపేర్లు ఎం.ఆర్.పి రెట్ల కంటే అధికంగా, నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ రిజిస్ట్రార్ కు ఇచ్చిన వినతి పత్రం లో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ డిమాండ్ చేశారు. గురువారం సబ్ రిజిస్ట్రార్ కు వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో నాన్ జ్యుడీషియల్ స్టాంపు పేపర్ల విక్రయాలు నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. స్టాంప్ పేపర్లు అధిక ధరలకు విక్రయిస్తుండటంతో వినియోగదారులు ఆర్థికంగా నష్టపోతున్నారని, రుణాలు, ఆస్తుల రిజిస్ట్రేషన్, స్థిరాస్తి పంపకాలు, భూముల కొనుగోళ్లు, విద్యార్థుల ఉపకార వేతనాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అఫిడవిట్ తయారీ, ఇతర క్రయవిక్రయాల కోసం నాన్ జ్యుడీషియల్ పేపర్లు ప్రజలకు నిత్యం అవసరమౌతాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల ఉద్యోగాల నోటిఫికేషన్లు వెలువడుతుండటంతో అభ్యర్థుల ఆదాయ ధ్రువీకరణపత్రంతో పాటు ఇతర అవసరాలకు స్టాంపు పేపర్లు తప్పనిసరి చేయడం తో దీన్ని ఆసరాగా చేసుకొని విక్రయదారులు ఇష్టారాజ్యంగా ధరలు పెంచి ఆర్థిక దోపిడీ కి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇట్టి అక్రమ విక్రయాలపై అధికారుల అజమాయిషీ లేకపోవడంతో వారు చెప్పిన రేటుకు వినియోగదారులు స్టాంప్ పేపర్ లు కొనుగోలు చేయడం తప్పడం లేదని ఆయన అన్నారు. గోదావరిఖని ప్రాంతంలోని లక్ష్మి నగర్ లో రూ.20, రూ.50, రూ.100 విలువైన స్టాంపు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్ మీద 30 నుంచి గరిష్ఠంగా 50 శాతం అధికంగా వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎందుకు అధికంగా వసూలు చేస్తున్నారని ప్రశ్నిస్తే అవసరం ఉంటే తీసుకోండి లేకుంటే వెళ్ళండి అనే సమాధానాలు చెప్తుంటే గత్యంతరం లేక ఎక్కువ డబ్బులకు కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.స్టాంపు వెండర్లు తమ పరిధిలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇండెంట్ పెట్టి స్టాంపు పేపర్లు కొనుగోలు చేస్తుంటారని , ప్రభుత్వం వీటి విలువ ఆధారంగా విక్రయాలపై అయిదు శాతం కమిషన్ ను కొనుగోలు సమయంలో మినహాయింపునిస్తోంది. కానీ అసలు ధరకు అదనంగా తీసుకుంటున్నారని ప్రశ్నిస్తే కొరత ఉందంటూ వెండర్స్ బుకాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, నిబంధనలను మేరకు విక్రయాలు జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని , జిల్లాలో సంబంధిత అధికారుల తనిఖీలు కూడా కరువయ్యాయని ఆయన అన్నారు. పలువురు స్టాంపుల విక్రయదారులు నిబంధనలకు విరుద్ధంగా నాన్ జ్యుడీషియల్ స్టాంపులపై ఎక్కువ డబ్బులు వసూలు చేస్తూ రూ.100 స్టాంపు పేపరుకు రూ.150, రూ.50లకు రూ.80, రూ.20 ఉన్న దానిని రూ.30 ధరలకు విక్రయిస్తున్నప్పటికీ, సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకవడం బాధాకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక ధరలకు విక్రయిస్తున్న వారి పై కఠినమైన చట్టపరమైన నిబంధనలు ఉన్నాయని, . ముఖ్యంగా ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం, స్టాంప్ వెండర్లు ప్రభుత్వ విధులను నిర్వర్తిస్తున్నందున వారిని “ప్రజా సేవకులు” (పబ్లిక్ సర్వెంట్ట్) గా పరిగణించాలని, దీనివల్ల వారు అధిక ధరలు వసూలు చేస్తే కేవలం లైసెన్స్ రద్దు మాత్రమే కాకుండా, అవినీతి నిరోధక చట్టం (ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్టు) కింద కూడా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే తీసుకునే చర్యలు లైసెన్స్ రద్దు, స్టాంప్ చట్టం నిబంధనలను ఉల్లంఘించినందుకు వెండర్ లైసెన్స్‌ను శాశ్వతంగా రద్దు చేస్తారని, క్రిమినల్ కేసులు, సెక్షన్ 420 (మోసం), ఇతర సంబంధిత స్టాంప్ చట్టాల కింద కేసులు నమోదు చేయబడతాయని జరిమానాలు, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టినందుకు లేదా ప్రజలను మోసం చేసినందుకు భారీగా జరిమానాలు, కఠిన మైన చట్టాలు ఉన్నప్పటికీ సంబంధించిన అధికారులు స్పందించకపోవడం బాధాకరమని, ఇప్పటికైనా స్పందించి ఎమ్మార్పీ కన్నా అధిక ధరలకు విక్రాయిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లెనిన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.